ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

10 హెచ్‌పీ.. తడికి మోపెడు..

పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతోనే బతుకులు బాగుపడ్డాయంటున్న రైతులు

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తుండడంతో రైతులు రెండు పంటలు వేస్తున్నారు. అవసరాన్ని బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తున్నారు. యాసంగి, వానకాలంలో పంటలు వేస్తూ ఆనందంగా జీవిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి ఇలా ఉంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మరోవైపు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములన్నీ బీళ్లుగా మారడం ఖాయమని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం రైతులు తమ బోరు బావులకు వినియోగిస్తున్న 5 హెచ్‌పీ మోటర్లకు బదులుగా 10 హెచ్‌పీ మోటర్లను వాడితే రైతులు, ప్రభుత్వంపై రెట్టింపు భారం పడనున్నది. రైతులు 5 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటేనే అనేక ఇబ్బందులు పడతారు. అలాంటిది ఏకంగా 10 హెచ్‌పీ మోటర్లను కొనుగోలు చేయాలంటే రూ.80 వేల నుంచి రూ. ఒక లక్ష వరకు అధనపు భారం పడనుంది. ఈ క్రమంలో కరెంటు లోడ్‌ను నియంత్రించేందుకు ఎక్కడికక్కడ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని కూడా పెంచాల్సి ఉంటుంది. ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యంతో 10 హెచ్‌పీ మోటర్లను నడిపిస్తే అవి కాలిపోయే పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు మళ్లీ పాత రోజుల మాదిరిగా కాలిపోయిన మోటర్లను బాగు చేయించేందుకు సమీప పట్టణాల్లోని మోటర్ వైండింగ్ దుకాణాలకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంటలకు నీరందక, మోటర్లను బాగు చేయించలేక బతుకులు ఆగమయ్యే పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

10 హెచ్‌పీ మోటర్లతో అడుగంటనున్న భూగర్భ జలాలు

నిర్మల్ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇక్కడి రైతులు బోరుబావుల కింద రెండు సీజన్లతో వరి వేస్తుంటారు. నీటి నిల్వలను బట్టి 3, 5 హెచ్‌పీ మోటర్లను వినియోగిస్తారు. రేవంత్‌రెడ్డి చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తే బోర్లలోని నీటి నిల్వలు తగ్గిపోయి, భూగర్భ జలాలు అడుగంటి పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్లకు 5 హెచ్‌పీ మోటర్లే సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమిస్తే కరెంటు కష్టాలతోపాటు రైతు ఆత్మహత్యలు తప్పునని జిల్లా రైతాంగం పేర్కొంటున్నది. వ్యవసాయంపై ఎలాంటి అవగాహన లేకుండా 3 గంటల కరెంటు చాలు, 10 హెచ్‌పీ మోటార్లు పెట్టకోవాలని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఇప్పుడు రెండు పంటలకు సరఫరా అవుతున్న నీరు.. రేపు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఒక్క పంటకు కూడా సరిపోదని పేర్కొంటున్నారు. బోర్లలోని నీటిని రెండు రోజుల్లో తోడేస్తే ఆరు నెలల దాకా పంటలకు ఎలా కాపాడుకునేదని ప్రశ్నిస్తున్నారు. రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడి రైతుల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరాయంగా ఉచిత కరెంట్ ఇచ్చి బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని రైతులు స్పష్టం చేస్తున్నారు.

❖ మూడు గంటలెట్ల సరిపోతయ్..

మూడు గంటల కరెంటు ఎట్ల సరిపోతది. ఇగ పంటలకు నీళ్లెట్ల సరి పోతయ్. రైతులందరూ ఒకేసారి నీళ్లు పెట్టుకునే పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. గిప్పుడు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరా రైతులందరికీ అనుకూలంగా ఉంది. చిన్న మోటర్లు పెట్టుకున్న రైతులు కూడా తమకు కావాల్సిన విధంగా పంటలకు నెమ్మదిగా నీరు పెట్టగలుగుతున్నరు. ఏదేమైనా సీఎం కేసీఆర్ వచ్చినంకనే మంచి జరుగుతున్నది. కాంగ్రెసోళ్లు వస్తే మళ్లీ పాత కథే.

- టాకిరే మధుసయ్య, ఎలుకపల్లి, పెంచికల్‌పేట్

❖ కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కటకట

పదేండ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకట ఉండేది. మళ్లీ వాళ్లు వస్తే గట్లనే అయితది. రైతులను ఇబ్బంది పెట్టినోళ్లు ముందుగా కాంగ్రెసోళ్లే. ఎప్పుడు కూడా రైతుల ఇబ్బందులు పట్టించుకోలె. కేసీఆర్ అచ్చినంకనే 24 గంటల కరెంటు ఉంటున్నది. దీంతో మాకు వీలు చిక్కినప్పుడల్లా పొలం కాడికి పోయి నీళ్లు పెడుతున్నం. గిప్పుడు కాంగ్రెసోళ్లు వస్తే 9 గంటలే ఇస్తమని అంటున్నరు. ఇగ వాళ్లు పాత రోజులు తెస్తమని ముందే చెబుతున్నరు. గతంలో మనం పడ్డ ఇబ్బందిని గుర్తు చేసుకుంటే, ఎవ్వరికి ఓటేయాలనేది రైతులకు గుర్తుకొస్తుంది. ఏదేమైనా కరెంట్ కష్టాలు గిప్పుడు మనకు పోయినయ్. మళ్లీ వాటిని తెచ్చి నెత్తిమీద పెట్టుకోవడం సరికాదనుకుంటున్న. **- గండయ్య, ఎల్లూరు, పెంచికల్‌పేట్**

❖ కాంగ్రెసోళ్లంటే నోయిలేని మాటలు

దహెగాం, నవంబర్21: రైతుల పట్ల కాంగ్రెసోళ్లవి నోయిలేని మాటలు.. ఎవ్వనం గురించి వారికి నిజాలు తెలిస్తే గిట్ల మాట్లాడరు. కాంగ్రెస్ లీడరు రేవంత్ రెడ్డి మూడు గంటల కరంటు సరిపోతదని అంటున్నడు. వాళ్లకు అసలు ఎవ్వనం ఎట్ల చేస్తరో తెలిస్తే గిట్ల మాట్లాడరు. మూడు గంటల కరెంట్ తో ఒక్క ఎకరాకు కూడా పని పారది. వీళ్లు రైతులను మళ్లీ ముంచుడే పనిగా పెట్టుకున్నట్లున్నరు. అందుకే మూడు గంటల కరెంట్ ఇస్తుండ్లే, గీ మూడు అంటూ ఏదేదో మాట్లాడుతున్నరు. కచ్చితంగా 24 గంటల కరెంట్ ఇవ్వలనే పట్టించుకుంటరు. కచ్చితంగా గట్లనే బుద్ధి చెబుతరు. **- జుట్పు సతీశ్, కమ్మరిపల్లి**

❖ నాటి రోజులు మర్చిపోలే..

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): గతంలో కాంగ్రెస్ పాలనను మర్చిపోలే. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కరంట్ ఎప్పుడత్తదో, ఎప్పుడు పోతదో, అసలు ఉంటదో, ఉండదో కూడా తెలిసేది కాదు. ఒక్కోసారి రోజులకు రోజులు కరెంటే ఉండకపొయ్యేది. ఇగ రైతులను ఏ ఒక్క రోజూ పట్టించుకోలే. రైతులు పిల్లల్లా వస్తున్నా వారిని పలకరించిన పాపానపోలేదు. రైతులు పెట్టుబడుల కోసం, ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బందు లు పడినా ఏనాడూ కనికరించలేదు. ఇయ్యాల ఏదో చేస్తమని పిట్టకథలు చెబుతున్నరు. నాటి రోజులను ఏఒక్క రైతూ మర్చిపోలేదు. పదేండ్లుగా తెలంగాణలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నయ్. 24 గంటల పాటు ఉచిత కరంటు ఉంపటన్నది. మంచిగ మూడు పంటలు పండించుకుంటున్నం. బీళ్లు వస్తే మళ్లా మూడు గంటలే ఇస్తమంటున్నరు. రైతులు సంతోషంగా ఉండడం కాంగ్రెసోళ్లకు ఇష్టం లేనట్లు ఉన్నది. గిప్పుడు 24 గంటల కరెంట్ ఉన్నది కావట్టే 3హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లను వాడుతున్నం. ఇగ బీళ్లు 10 హెచ్‌పీ పెట్టుకోమని చెబుతున్నరు. గిట్లయితే బీళ్లు రైతులను బతకనిచ్చినట్లే. అందుకే రైతులు మంచిగ ఆలోచించి ఓటియ్యాలె. మనకు మంచి చేస్తున్న పార్టీని వదులుకుంటే మళ్లీ పాత కథే. **- ఓడెల మల్లయ్య, రైతు పెంచికల్‌పేట్**

❖ 24 గంటలుంటనే పంటలకు మేలు

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): కరంటు 24 గంటలుంటనే మాకు మేలైతది. తెలంగాణ సర్కారు వచ్చినంకనే మాకు 24 గంటల కరెంటు ఉంటున్నది. మాకున్న రెండకరాలకు ఎప్పుడంటే అప్పుడు నీరు పారిస్తున్నం. పంటలు కూడా మంచిగ పండుతున్నయ్. మా ప్రాంతంలో రైతులందరం 3, 5 హెచ్‌పీల మోటర్లు ఉన్నయ్. రైతులకు అవసరమైనప్పుడు పొలానికి వెళ్లి నీళ్లు పెట్టుకుంటున్నం. 10 హెచ్‌పీ మోటర్లు ఏడ పనిచేస్తయ్. అంత పెద్ద పెట్టుబడి కూడా రైతులు భరించలేరు. గీ కాంగ్రెసోళ్లు తెలిసి మాట్లాడుతున్నరో.. తెల్కర మాట్లాడుతున్నరో అర్థం కావాట్లె. గీళ్లకు ఓటేస్తే ఇగ కరెంట్ గోస, నీళ్ల గోస, ఎవ్వనం గోస మళ్లొస్తది.. **-తెలుగే ఉమామహేశ్వర్, పెంచికల్‌పేట్ మండలం**

❖ ఇగ బోర్లళ్ల నీళ్లుండవు..

మన ప్రాంతంలో 10హెచ్‌పీ మోటర్లు గుండెంత నీళ్ల బోర్లల్లో ఉండవు. గిది కూడా గా కాంగ్రెసోళ్లకు తెల్కర పాయే. గిప్పుడిప్పుడే రైతులు బోర్లు చేసుకొని రెండు మంచి పంటలు పండిస్తున్నరు. కాంగ్రెసోళ్లు చెప్పిండి వింటే మూడు గంటల కరంటుకు పొలాలన్నీ ఎండిపోతయి. ఇగ రైతుల కథ పాతదే అయితది. ఇగ రైతులు బోర్లు ఏసుడు బందు పెడితే మాకు కూడా గిరాకీ లేక తిప్పలు పడాల్సి ఉంటది. రైతులను ఇబ్బంది పెట్టే ప్లాన్నన్నే కాంగ్రెస్ ఉన్నట్లు కనిపిస్తున్నది. గీళ్లను పట్టించుకుంటే మొదటికే మోసం వస్తది. **- గురిజాల శ్రీనివాస్, బోర్లవెల్లి, దహెగాం**

❖ మూడు గంటలంటే అందరికీ నష్టమే..

కాంగ్రెసోళ్లు అన్నట్లుగా మూ డు గంటల కరంటు ఇస్తే రైతుల పంటలు ఎండి పోవడం ఖా యం. ఇది అన్ని వర్గాల మీద ప్రభావం చూపుతది. గిప్పుడు 24గంటల కరంటు ఇవ్వడం వలన బోర్లు వేసుకుని రైతులు వేలాది ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నరు. ఫర్టిలైజర్ వ్యాపారాలు కూడా మంచిగ నడుస్తున్నయ్. కాంగ్రెసోళ్ల మాటలను రైతులు చాలా జాగ్రత్తగా గమనించాలె. మనకు ఏ నష్టం జరగకుండా చూసుకోవాలె. కొద్దిగ ఆగమైనా మళ్లీ పాత చిత్రం చూపుతరు. అందుకే రైతులు మూడు గంటల కరెంట్ కావాల్నా.. 24 గంటల కరెంట్ కావాల్నా ఆలోచించి ఓటియ్యాలె. మేమైతే 24 గంటల కరంట్ దిక్కే ఉంటం. **- లొనారే సునీల్ పటేల్, ఫర్టిలైజర్ వ్యాపారి, దహెగాం**

❖ రైతులకు మంచిజేసుడు కాంగ్రెస్‌కు తెల్వదు..

దహెగాం, నవంబర్ 21: ధరణి పోర్టల్ రైతులకు మంచి చేస్తున్నది. అందుకే అది కాంగ్రెసోళ్లకు నచ్చడం లేదు. నిజాం కాలం నాటి రెవెన్యూ చట్టాన్ని మార్చి మన కేసీఆర్ ఎంతో మంది నిపుణులతో చర్చించి ధరణి పోర్టల్ ను తీసుకొచ్చిన్రు. దీంతో రైతుల భూముల విషయంలో ఎంతో భద్రత కలిగింది. భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ధరణితోని అర్రగంటలో అయిపోతున్నది. మొత్తంగా అక్రమాలన్నింటికీ ఇది చెక్ పెట్టింది. ఇప్పుడు దీనినే కాంగ్రెసోళ్లు బంగాళాఖాతంలో వేస్తమంటున్నరు. అంటే వాళ్లను వాళ్లే ముంచుకుంటున్నరు. వాళ్లు అధికారం కోసం దిగజారిపోయి మాట్లాడుతున్నరు. రైతులకు, ప్రజలకు మంచిజేసుడు వాళ్లకు తెల్వదు. వాళ్లదంతా నష్టం జేసే పనే ఉంటది. గిప్పుడు కూడా ఏదో కుట్రలు చేస్తున్నట్లే కనిపిస్తున్నది. **- తోట చందు, వ్యాపారి దహెగాం**

❖ భూములకు శ్రీరామ రక్షణ

బెజ్జూర్, నవంబర్ 21: ధరణితో రైతుల భూములకు రక్షణ ఉంటున్నది. గతంలో ధరణి లేక రెవెన్యూ రికార్డుల్లో ఇష్టమచ్చినట్లు పట్వారీలు ఒకరి భూములపై మరొకరి పేర్లు రాసి రైతులను నానా ఇబ్బందులు పెట్టేవారు. కానీ ధరణిలో ఇలాంటి దొంగ పనులకు అవకాశం లేకుండా ఉన్నది. రైతు బొటన వేలు పెట్టనిదే భూముల రికార్డులు మార్చడం వీలు లేకుండా మారింది. ఇలాంటి ధరణి పోర్టల్ ను రేవంత్ రెడ్డి బంగాళ ఖాతంలో వేయాలని అంటున్నడు. ధరణి తీసేస్తే మళ్లీ భూములన్నీ పెత్తందార్లకు పోతయ్. అలా చేసేందుకే ధరణి తీసేస్తమని అంటున్నరు. రైతులు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మోసపోయినట్టే. ధరణియే భూములకు శ్రీరామ రక్ష. ధరణి తీసేస్తమంటే ఊరుకోం. **-ఆలం అర్జున్ రావు, కుకుడ**

❖ కౌలు రైతులకు కాలమ్ పెడితే ఇక్కట్లే..

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : కౌలు రైతులకు ప్రత్యేకంగా కాలమ్ పెడితే పట్టేదారులకు ఇబ్బందులు వస్తయ్. భూసమస్యలు మళ్లీ మొదటికి వస్తయ్. ధరణిని తీసేసి, మళ్లీ కాగితాలపై పహాణీలను రాసి ఇచ్చే పద్ధతులు తేవాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నది. గతంలో అమలులో ఉన్న ఈ విధానాలతో రైతులం చాలా ఇబ్బందులు పడేవాళ్లం. ఏ పనున్నా అధికారుల మట్టూ తిరగాల్సి వచ్చేది. వాళ్లు మమ్మల్ని పట్టించుకునేటోళ్లే కాదు. రైతులంటనే వాళ్లకు గిట్టేది కాదు. గిప్పుడు తెల్సిన ధరణి పోర్టల్ మంచిగున్నది. అధికారులతోని ఇబ్బందులు హూడా ఉండయ్. **- శనివారం ఎల్లయ్య, పెంచికల్‌పేట్ మండలం**

ధరణి పోతే అరిగోసే..

'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు జీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : స్వయంగా రైతుబిడ్డ అయిన సీఎం కేసీఆర్.. ముందు మూపుతో భూములకు రక్షణ కల్పించేందుకు ధరణిని తీసుకొచ్చారు. ఈ పోర్టల్ వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అదే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలుకొని.. కింది స్థాయిలోని వీఆర్వోల వరకు డబ్బులు ఇవ్వందే పని జరిగేది కాదు. పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఇలా ఏర్పైన సరే రైతులను ఏడిపించినయ్. అధికారులు రాత్రికి రాత్రే పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో.. పహణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్పులు, చేర్పులు చేసేటోళ్లు. పెన్ను పట్టి రాసింది భూమి.. గీసింది హద్దు.. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి వేరే టోళ్ల పేరుకు మారిందన్న ముచ్చటే తెలిసేది కాదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందామని చూసే సరికి వాళ్ల పేరు మీద భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవ్వనం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్వోల చుట్టూ తిరుగుడే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్ స్టేషన్ పంచాయతీలు ఇవేవి తెగక పోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. ఈ పంచాయితీలన్నీ పహణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా పహణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరోకరి (కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోగా రైతు పహణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కాంగ్రెస్ గిదే పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతుండు. అనుభవదారు(కౌలు)దారు కాలమ్ తీసుకువచ్చి రైతులను మళ్లీసారి మోసం చేయాలని చూస్తున్నరు. భూమిని అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితేగానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నది. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకువచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కు దారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నది. పదేళ్ల కిందట తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. గదే మళ్లీ తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేసినా.. నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు.

❖ కౌలుకు ఇచ్చినా ధోకా లేదు

బెజ్జూర్, నవంబర్ 21: సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను పెట్టడంతో భూములను ఎన్నేండ్ల కౌలుకిచ్చినా వచ్చేదారు భూములను ఎలాంటి ధోకా లేదు. గతంలో కౌలుకు తీసుకున్నోళ్లు భూమిని ఎలా పండిస్తే అలా పండిస్తుండేవారు. అప్పుడు భూములను ఎలాంటి పట్టా మార్పిడి చేయకుండా ఇస్తే అసలు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు. కానీ అప్పుడు ధరణి లేకుండా అవకాశాలు లేకుండా కాస్తుండేవారు. దీంతో కౌలుదారులు కూడా ఇబ్బందులు పడేవారు. ధరణి వస్తుందని తెలిసిన తర్వాత కౌలుదారులు ఇబ్బందులు పడుతుండగా అప్పుడు ధరణి వచ్చాక కౌలుదారులు కూడా ధీమాగా ఉన్నారు. అప్పుడు రైతులు ఇబ్బందులు పడేవారు. ధరణి వచ్చాక కౌలుదారులు కేవలం పట్టాదారులకు కౌలు ఇచ్చేటట్టు ఎవరూ చెయ్యడంలేదు. భూమి లేని రైతులకు కౌలు రూపంలో భూములు లభిస్తాయంటే ధరణితోనే ఇది సాధ్యమవుతున్నది. **-బొజ్జో సురేశ్, కుకుడ**

❖ మా సమస్యలు తీరిపోయినయ్..

ధరణితోనే మా భూముల సమస్యలు తీరిపోయినయ్. ధరణి కంటే ముందు ఏటా పహణీలు తీసుకోవాలన్నా, బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాలన్నా చాలా ఇబ్బందులు అయ్యేవి. గిప్పుడు ధరణి తేవడంతో మా భూముల సమస్యలు పరిష్కారమైనయ్. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్‌లోనే పహాణీలను తీసుకున్నం. బ్యాంకు రుణాలు, రైతు బంధు పథకాలు ఎలాంటి పైరవీలు లేకుండా వస్తున్నయ్. **- కొండగుర్ల మోతీరాం, గంగాపూర్, చింతమానెపల్లి**

❖ సంతోషంగా బతుకుడు ఇష్టం లేనట్లుంది..

బెజ్జూర్, నవంబర్ 21: రైతులు సంతోషంగా బతుకుండ కాంగ్రెస్ లీడరు రేవంత్ రెడ్డికి ఇష్టం లేనట్లున్నది. ఇప్పుడిప్పుడే తెలంగాణలో రైతులు కోలుకుంటున్నరు. 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమాతో రైతులు సంతోషంగా బతుకుతున్నరు. ధరణి వద్దంటున్నందర్నీ వాళ్లకు దాని వీలువ తెలుస్తలేదు. కాంగ్రెసోళ్లు రైతులకు మళ్లీసారి అన్యాయం చేసేటట్లే కనపడుతున్నరు. కరంటు మూడు గంటలే చాలంటున్నరు. రేవంత్ రెడ్డికి రైతుల కష్టం తెలిస్తే ఇట్ల మాట్లాడడు. సీఎం కేసీఆర్ వచ్చినంకనే బీడుబారిన భూములన్నీ పంటలతో కళకళలాడుతున్నయ్. కాంగ్రెసోళ్ల చేతికి మళ్లీ అధికారమొస్తే, ఇబ్బందుతుడి. ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తమని వాళ్లే చెబుతున్నరు. ఇగ వాళ్ల కుళ్లు బుద్ధి ఇంతకన్న ఏం చెప్పాలె. **-కావుడే రాజారాం, బెజ్జూర్**

❖ చీకటి బతుకులే అయితయ్..

బెజ్జూర్, నవంబర్ 21: కాంగ్రెసోళ్లను నమ్మితే మళ్లీ రైతుల బతులు చీకట్లే అయితయ్. రేవంత్ రెడ్డి కరెంట్ మూడు గంటలే చాలంటున్నడు. గిట్లయితే ఇగ మల్లా పొలాల కాడ్నే పండుకునుడు అయితది. గిప్పుడయితే 24 గంటల కరెంట్ ఉంటున్నది. అవసరమున్నప్పుడు పోయి పుష్కలంగా నీరు పెట్టుకొని వస్తున్నం. దీంతో దిగుబడి కూడా మంచిగుంటున్నది. ఇప్పుడయితే ఏ ఇబ్బందే లేదు. రైతులు మంచిగ బతుకుడు కాంగ్రెసోళ్లకు ఇష్టమున్నట్లు కనిపిస్తలేదు. మళ్లీ నట్టేట ముంచే పనులు చేస్తున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు అంటున్నరు. ఇలా వాడితే బోర్లలో నీరు సరిపోక పోవడమే కాకుండా అంత పెద్ద మోటర్లు కొనుక్కునే పరిస్థితి లేదు. ఇగ వీళ్లస్తే ఇబ్బందుతుడని రైతులు మళ్లీ గుర్తు చేసుకోవాలె. **- చునారృద్ నోముజ, రైతు**

❖ 10గుంటలు కూడా తడవదు

మూడు గంటల కరెంటుతోని 10 గుంటల పొలం కూడా తడవదు. మళ్లీ పాత కథే అయితది. రైతులు మంచి పంటలు పండిస్తుండే ఓర్వలేక ఇట్లాంటి తలతిక్క మాటలు కాంగ్రెసోళ్లు మాట్లాడుతున్నరు. నాకు ఒక బోరు కింద అయిదెకరాల పొలాన్ని రెండు పంటలు పండిస్తున్న. ఇంత మంచి సర్కారును ఎందుకు కాదనుకుంటం. సీఎం కేసీఆరేకు రైతులంటే, ఎవ్వనమంటే మొత్తం తెలుసు. బీజేపోళ్లు పంట కొనబోమన్నా, ఆయనే కొన్నరు. కేంద్రాలు పెట్టేంచిండు. ఇయ్యాల మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ ను ప్రజలెందుకు కోరుకుంటరు.. వాళ్లనే బంగాళాఖాతంలో ప్రజలు వియ్యబోతున్నరు. **- రామగోని ప్రేంసాగర్ గౌడ్, లగ్గాం**

❖ బోర్లు కూలిపోవుడు ఖాయం

కాంగ్రెసోళ్లు అన్నట్లు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ఒక్క దెబ్బకే బోర్లు కూలిపోతయి. రైతులకు డబుల్ ఖర్చయితది. నాకు 100 ఫీట్ల బోరు ఉన్నది. ఈ బోరుతో మూడెకరాల పొలం పండించుకుంటున్న. గింత మంచి సౌకర్యం చేసిన సర్కారును కాదని కాంగ్రెసోళ్లకు మేమేందుకు ఓట్లిస్తం. వాళ్ల మాటలు నమ్మి రైతులు ఎవ్వరూ మోసపోవద్దు. పదేండ్ల నంది ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎవ్వనం చేసుకుంటున్నం. ఇంత మంచి సర్కారు మళ్లెకే కనిపిస్తలేదు. వాళ్లు వస్తే మళ్లీ గతంలో పడ్డట్లు అనేక ఇబ్బందులే పడుడైతది. అందుకే 24 గంటల కరెంటు ఇస్తున్న సీఎం కేసీఆర్ వెంట మనం నిలవాలె. గట్లయితనే మనకు మంచి జరుగుతది. **- నస్కూరి జంపయ్య, లగ్గాం**

❖ దళారులకు మళ్లే ఎంట్రీ..

ధరణి కంటే ముందు రెవెన్యూ కార్యాలయాల్లో దళారులు ఎక్కువగా ఉండేవాళ్లు. వాళ్ల ద్వారా వెళ్లినే పనులయ్యేటియి. పహణీ కావాలన్నా, భూములకు సమస్యలు తీరాలన్నా దళారులతోనే అయ్యేవి. వాళ్లు అడిగిన కాడికి ఇయ్యాల్సి వచ్చేది. గిప్పుడు తెలంగాణ ప్రభుత్వం ధరణి తేవడంతో దళారుల ఆటలు బంద్తైనయ్. ఆన్‌లైన్ విధానంలో రైతులకు కావాల్సిన భూముల అన్ని సర్టిఫికెట్లు అందుబాటులోనికి వచ్చినయ్. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తది. కాంగ్రెస్ ఏ కూడా అదే ఆలోచన అన్నట్లు కనిపిస్తున్నది. గిట్లయితే మళ్లీ ఇబ్బందులు పడుడే అయితది. దళారుల రాజ్యం కావాల్నో.. ధరణి కావాల్నో మళ్లీ రైతులే మళ్లొక్కసారి నిర్ణయించుకోవాలె. **- గోమాసి శివారం గంగాపూర్, చింతలమానెపల్లి మండలం**

❖ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక్కట్లే..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి తీసివేస్తమని అంటున్నరు. మళ్లీ పాత పద్ధతే తెస్తరట. ఇగ దళారులను తీసుకొచ్చి ఆఫీసుల్ల మళ్లా పెడుతమని చెబుతున్నరు. కౌలు రైతుల పేరు హూడా చేర్చుతమని అంటున్నరు. గిట్లయితే రైతులకు మళ్లీ కష్టాలు మొదలవుతాయి. గతంలో జరిగిన విధానాలతోనే ఎన్ని ఇబ్బందులు పడ్డారో రైతులకు తెలుసు. ధరణితోనే భూముల సమస్యలు తీరిపోయాయి. కాంగ్రెస్ మళ్లీ పాత పద్ధతే అనుడు మంచిగ లేదు. ప్రజల్ల నమ్మకాల పాలు చేసే పనికి పున